## ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం : జెసి

**ప్రజాశక్తి - కడప :** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సభా భవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. జెసితోపాటు డిఆర్ఒ, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. అనంతరం అర్జీ దారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. గోపవరం మండలానికి చెందిన రమా దేవి అనే మహిళ తమ కుటుంబం పేరు మీద సెంటు భూమి స్థలం కూడా లేదని ఆన్‌లైన్‌లో భూమి ఉన్నట్లుగా చూపించడంతో ఇద్దరి కూతుర్లకుతల్లికి వందనం నగదు జమకాలేదనివాపోయారు. ఆన్‌లైన్‌లో తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని అర్జీని సమర్పించారు.

# మరింత ఆర్థికాభివృద్ధికి చర్యలు

### - జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత

**ప్రజాశక్తి - కడప**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర సాధనకు పి-4 ద్వారా మరింత ఆర్థిక అభివృద్ధికి చర్యలు చేపట్టారని రాష్ట్ర బిసి సంక్షేమం చేనేత జౌళీ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్. సవిత అన్నారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ పై సమగ్రంగా సమీక్షించేందుకు జిల్లా సచివాలయంలోని పిజిఆర్ఎస్ హాల్‌లో మంత్రి అధ్యక్షతన కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి, కమలాపురం శాసన సభ్యులు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, జెసి అదితిసింగ్, డిఆర్ఒ విశ్వేశ్వరనాయుడు వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్‌డిఒలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడు అన్నారు. ముఖ్యమంత్రి ఆరు నెలలుగా క్షేత్ర స్థాయిలో విస్తృత సర్వే, సమాచారం సేకరించి, పి 4 ను తీసుకువచ్చారు అన్నారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే 100 శాతం విజయవంతం చేయొచ్చన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ముందడుగు వేద్దామని తెలిపారు. బంగారు కుటుంబాలను ఎంపిక చేయడంతో పాటు,

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత

అవసరమైన సాయం అందించడానికి ముందుకు వచ్చే మార్గదర్శులను గుర్తించాలన్నారు. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ వైఎస్ఆర్ కడప జిల్లా స్వర్ణాంధ్ర- 2047 కు జిల్లా లక్ష్యాన్ని చేరుకోవడానికి రానున్న ఐదేళ్లలో జిల్లాలో చేపట్టాల్సిన అభివృద్ధిపై పక్కా ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజంలో పేదరికాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌ను కలెక్టం సవివరంగా వివరించారు.

# ఓపికతో ఉండండి.. మంచిరోజులొస్తాయి

### సమస్యలపై పోరాటం చేద్దాం
### ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం వై.ఎస్.జగన్

**ప్రజాశక్తి - పులివెందుల టౌన్**

'రానున్నాయి మంచి రోజులు.. ఓపికతో ఉండండి, సమస్యలపై పోరాటం చేదాం' అని నాయకులకు, కార్యకర్తలకు వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా పులివెందులకు చేరుకున్న ఆయనకు వైసిపి, నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని భాకరాపురం హెలిప్యాడ్ నుంచి వైసిపి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో వైసిపి నాయకుల పై అక్రమ కేసులు పెట్టిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందిస్తూ ధైర్యంగా ఉండండి వచ్చేది మన ప్రభుత్వమే మీకు ఎప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తున్నారని, అర్హత ఉన్నా పథకాల అందలేదని ప్రజలు జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ న్యాయపరంగా పోరాటం చేసి ప్రతి ఒక్కరికీ మేలు జరిగేలా పోరాటం చేస్తామని తెలిపారు. రాత్రి ఇక్కడే బస చేసి మంగళవారం ఉదయం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి

ప్రజాదర్బార్‌లో వృద్ధులతో మాట్లాడుతున్న వై.ఎస్.జగన్

వేడుకల్లో పాల్గొని తండ్రికి ఘనంగా నివాళులు అర్పించి, తిరిగి పులివెందుల క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. ఆయన వెంట కడప పార్లమెంట్ సభ్యుడు వై.ఎస్. అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్ బాబు బాబు, మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యుడు రఘురామిరెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి , మాజీ డిప్యూటీ శాసనమండలి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైయస్ మనోహర్ రెడ్డితోపాటు నాయకులు ఉన్నారు.

# వైసిపిని ప్రజలు అధఃపాతాళానికి తొక్కేశారు

### - మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి

**ప్రజాశక్తి- జమ్మలమడుగు రూరల్**

2019 ఎన్నికల్లో 151 సీట్లు ఇచ్చిన ప్రజలే 2024లో వైసిపిని 11 సీట్లకే పరిమితం చేసి అదః పాతాళానికి తొక్కారని రాబోయే ఎన్నికల్లో సింగిల్ డిజిట్‌కే సరిపెట్టుకోవాల్సి వస్తుందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు మండలంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా గండికోట గ్రామం, కన్నెలూరులో ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని చెబుతున్నారన్నారు. ప్రజల్లో వ్యతిరేకత పెట్టుకుని మళ్లీ జగన్ పాదయాత్ర చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. అంతకు ముందు జమ్మలమడుగు ఇన్‌ఛార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో గండికోట పర్యాటక కేంద్రం నుండి దప్పెర్ల బోటింగ్ పాయింట్, పొన్న తోట గ్రామం మీదుగా జమ్మలమడుగు రోడ్డు నిర్మాణానికి జిల్లా అధికార ప్రతినిధి తుమ్మలూరు శ్రీనివాసులు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుమ్మలూరు మల్లికార్జున వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు నాగేశ్వర రెడ్డి, మైలవరం మండల నాయకులు చరిత బిల్డర్ చెన్నకేశవ రెడ్డి, సంతోష్, పుల్లారెడ్డి, గండికోట సర్పంచ్ కామాటి గురు ఈశ్వర్ పాల్గొన్నారు.

**చాపాడు (మైదుకూరు) :** ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి ఇంటికీ వెళుతున్నామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి తెలిపారు. సోమవారం మైదుకూరు పట్టణంలోని 8వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు ప్రతి ఇంటికి టిడిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని క్రమంగా అమలు పరుస్తున్నామన్నారు. తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అమలు పరచామన్నారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపాల జగన్, దాసరి బాబు, శ్రీనివాసులు, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ గురివిరెడ్డి, లాయర్ శ్రీను, క్రిష్ణయ్య ,అన్నవరం సుధాకర్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి,మేకల బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై 'కూటమి' దృష్టి సారించాలి

- అనుమతులు ఇవ్వకుండా విద్యార్థులను ఎలా తీసుకున్నారు
- పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల
- అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం

మీడియాతో మాట్లాడుతున్న వై.ఎస్.షర్మిల

**ప్రజాశక్తి - కడప అర్బన్/కడప**

కూటమి ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై దృష్టి పెట్టాలని, కౌన్సిల్ ఆఫ్ అర్కిటెక్ అనుమతులు ఇవ్వకుండా విద్యార్థులను ఎలా తీసుకున్నారని పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిల ప్రశ్నించారు. సోమవారం డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్ అనుమతి లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా ఉందని చెప్పారు. ఈ పాపం మాజీ ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ అవినాష్ రెడ్డిదేనని పేర్కొన్నారు. ఒక్కో విద్యార్థి రూ.15 లక్షల మేర ఖర్చు పెట్టి చదువుతున్నారని తెలిపారు. 5 ఏళ్ల ఈ కోర్సు చదివి ఇప్పుడు పూర్తి చేసుకో బోతున్నారని చెప్పారు. కొత్త జీవితాన్ని మొదలు పెట్టాల్సి ఉందని, ఇలాంటి సమయంలో వాలిడేటెడ్ సర్టిఫికేట్ వస్తుందో లేదో తెలియక విద్యార్థులు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2020లో ఈ యూనివర్సిటీ స్థాపించారని, అప్పుడు కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి ఇవ్వలేదని, తొలి బ్యాచ్ లో చేరికలకు అప్పటి ప్రభుత్వం మభ్య పెట్టిందని పేర్కొన్నారు. ఇది చాలా అన్యాయమని తెలిపారు. ఇప్పటి వరకు తొలి బ్యాచ్ ఎన్‌రోల్ మెంట్ లేదని చెప్పారు. తర్వాత మూడు ఏళ్ల వరుసగా ఎన్‌రోల్ లేదని పేర్కొన్నారు. ఇది తీరని అన్యాయమని తెలిపారు. ఇలా ఎలా విద్యార్థుల జీవితాలు ఫణంగా పెట్టారని ప్రశ్నించారు. ఇది జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి నిర్లక్ష్యమని చెప్పారు. ఇక్కడ అనుమతులు లేవని తెలిసి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు అనుమతుల కోసం ప్రయత్నాలు ఎందుకు చేయలేదన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, గత ప్రభుత్వం చేసిన తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించారు. ఏడాదిగా సిఒఎ అనుమతులు కావాలని విద్యార్థులు పోరాటం చేస్తున్నారని, ఎందుకు ఇవ్వలేదని తెలిపారు. సర్టిఫికెట్ లేకుంటే... విద్యార్థుల జీవితాలు ఏమవ్వాలని చెప్పారు. దీనిపై చంద్రబాబు, పవన్,లోకేష్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని పేర్కొన్నారు.

**అర్కిటెక్చర్ విద్యార్థుల నిరసనకు వైసిపి మద్దతు**

**కడప :** కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో విద్యార్థులు చేస్తున్న నిరాహార దీక్షకు సోమవారం మాజీ ముఖ్యమంత్రి అంజాద్ బాషా, యువజన విభాగం అధ్యక్షులు దేవి రెడ్డి ఆదిత్య సంఘీభావం తెలిపారు. విద్యార్థులు ఎడిసెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని, సిఒఎ (కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్) అనుమతులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన విద్యార్థులు చేస్తున్నారు. విద్యార్థులు చేపట్టిన దీక్షలకు సంఘీభావం తెలిపిన అనంతరం అంజాద్ బాషా మాట్లాడారు. ఈ యూనివర్సిటీకి ఇప్పటికీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం, పర్మిషన్లు మంజూరు చేయకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందనే అనుమానం వ్యక్తమవుతందన్నారు. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించినా, ఆయన అందుబాటులోకి రాలేదని అంజాద్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మొహమ్మద్ షఫీ, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి గురు ప్రసాద్, నాయకులు ఇబ్రహీం మియా, సాయిఫ్ పాల్గొన్నారు.

## టెండర్ వేసిన వారికే గదులు కేటాయించాలి: సిపిఎం

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** ఆర్‌టిసి బస్టాండ్‌లో టెండర్ వేసిన వారికే గదులు కేటాయించాలని, బస్టాండ్ ఆవరణంలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కడప ఆర్‌టిసి ఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ కడప ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో వర్షం వస్తే డ్రెయినేజీ నీరంతా బస్టాండ్ చుట్టూ నిలుస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్‌లో టెండర్లు వేసి 6 నెలలు అవుతున్నా గదులు చూపెట్టడంలో ఆర్‌టిసి ఉన్నత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో టెండర్లలో స్రవంతి అనే దళిత మహిళ పాల్గొని పి.17ఎ, పి17సి రూములను దక్కించుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు కొలతలు వేసి రూములు చూపెట్టకుండా ఆర్ఎం, ఈడి, సివిల్ ఇంజినీరింగ్ సెక్షన్ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రూములను ఆయా టెండరు దారులకు దక్కేలా చర్యలుచేపట్టాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాసులు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు చంద్రా రెడ్డి, నాయకులు నరసింహ, గోవిందు, పి.వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, మహిళా సంఘం నాయకులు కామేశ్వరమ్మ, సరిత, జమీల తో పాటు విద్యార్థి, యువజన సంఘం నాయకులు రవి, శివకుమార్, రాహుల్ తో పాటు టెండర్లు వేసిన లబ్ధిదారులు, బాధితులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతాం

**ప్రజాశక్తి-కాశినాయన :** ఉపాధ్యాయ సమస్యలు ఏవైనా వాటిలో ముందుండి ఎస్‌టియు పోరాడుతుందని మండల శాఖ అధ్యక్షులు రవీంద్రబాబు పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులచే ఎస్‌టియు సభ్యత నమోదు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి ఇచ్చినట్లయితే వెంటనే కృషి చేస్తామన్నారు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మండల పరిధిలోని అన్ని పాఠశాల లను సందర్శించి ఉపాధ్యాయ సమస్యలపైన మమేకమై వంద శాతం సభ్యత నమోదు పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఎస్‌టియు నాయకులు బి. బాలరాజు, వాకా చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి వివి నారాయణ, మండల ఆర్థికా ర్యదర్శి టి.ప్రదీప్, టిప్రసాద్, యం .రామకృష్ణారెడ్డి, ఎల్ రవీంద్రబాబు, టి.వెంకటసుబ్బయ్య, యు.సుబ్రమణ్యం, జి.పీరుబాషా పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

**ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె :** ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని కెవికె శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సోమవారం కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని పెద్ద లేబాక గ్రామంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కెవికె సేద్యపు విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సాయి మహేశ్వరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడంలో వివిధ పథకాల ద్వారా ఎంతో కృషి చేస్తున్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం అనాదిగా చేస్తున్న వ్యవసాయమని చెప్పారు. జీవన ఎరువుల వినియోగం, ద్రవరూప సేంద్రియ ఎరువుల తయారీ గురించి వివరించారు. కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ బాబు, పశువిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని వాటర్ ప్లాంట్ యాజమాన్యం

**ప్రజాశక్తి - బద్వేలు :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జుబేర్ వాటర్ ప్లాంట్‌పై తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్ సంయుక్తంగా మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ, మహబూబ్ నగర్ వార్డ్ సచివాలయం,14వ వార్డు మహబూబ్ నగర్ పరిధిలో జుబేర్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు వాటర్ ప్లాంట్ నిర్వహణ కోసం ప్రభుత్వం నిర్దేశించిన ఐఎస్ఐ, బిఐఎస్, ఎఫ్ఎస్ఎస్ఎఐ సంస్థల నుండి అనుమతులేవి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా మంచినీటిని అధిక ధరలకు విక్రయిన్నారని చెప్పారు.

## సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

**ప్రజాశక్తి- కడప అర్బన్ :** ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా పేర్కొన్నారు. సోమవారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు దేశవ్యాప్త సార్వత్ర సమ్మె సందర్భంగా నిర్వహించే ర్యాలీ, నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పనిగంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాల ఫలితంగా 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న చరిత్ర కార్మిక సంఘాలకు ఉందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచటాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 9న నిర్వహించే ర్యాలీలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని కార్మికులకు సంఘీభావం మద్దతు తెలియజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సివి రమణ, అజాజ్ అహ్మద్, నాయకులు శివశంకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

**యుఇఇయు సంపూర్ణ మద్దతు..** విద్యుత్ రంగాన్ని కాపాడుకుందాం, కార్మికుల చట్టాలను పరిరక్షించుకుందాం, విద్యుత్ జాతీయ సంఘాల పిలుపుమేరకు ఈనెల 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని యుఇఇయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సుదర్శన్ రెడ్డి పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డిస్కం ప్రెసిడెంట్ శివశంకర్, యూనియన్ గౌరాధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారి కె.సురేంద్ర, నాగ మల్లయ్య, రాజా పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందుకు నిరసనగా ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక నాయకులు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ కుమార్ సోమవారం విలేకరులతో మాటాడారు. సమావేశంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్, కోశాధికారి రాఘవ, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్ పాల్గొన్నారు.

## బాలాజీ డెవలపర్స్‌పై చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - కడప అర్బన్**

ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకులు

నగరంలోని రామాంజనేయపురం జర్నలిస్టు కాలనీలో కాలువను ఆక్రమించి లేఔట్ వేసిన బాలాజీ డెవలపర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతలు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీ డెవలపర్స్ యాజమాన్యం సర్వేనంబర్ 424/4సి లో అనాదిగా ఉన్న వంక కాలువను మూసివేసి లేఔట్ వేశారన్నారు. బాలాజీ డెవలపర్స్ లేఅవుట్ స్థలం ప్రభుత్వ స్థలమని, ప్రభుత్వ స్థలంలో లేఅవుట్ అనుమతులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. భూ ఆక్రమణ చట్టం సెక్షన్ 7 ప్రకారం ప్రభుత్వ స్థలాన్ని ప్రయివేట్ వ్యక్తులు అక్రమిస్తే ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆ లేఔట్ పరిధిలో ఉన్న స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, అక్కడ ఉన్న కట్టడాలన్నీ కూల్చి వేయాలని చెప్పారు. లేకపోతే రానున్న కాలంలో ప్రజానీకానికి కలుపుకుని పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, కాంగ్రెస్ పార్టీ అఖిల భారత కో- ఆర్డినేటర్ సత్తార్, ఆప్ నేత శ్రీనివాసులు, జనతాదళ్ నేత ప్రతాపరెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, ఆర్ఎస్‌పి జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాము, ఆర్‌సిపి నగర కార్యదర్శి ఎస్.మగ్బుల్ బాష, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, స్టూడెంట్ బ్లాక్ జిల్లా కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, రవి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బయాలజీ టీచర్ ఆత్మహత్యాయత్నం

**ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)**

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టీచర్

మైదుకూరు మండలం వనిపెంట గురుకుల పాఠశాలలో బయాలజీ ఉపాధ్యా యురాలుగా పనిచేస్తున్న జ్యోతి సోమ వారం పాఠశాల ఆవరణలో మాత్రలు మింగి ఆత్మ హత్యకు యత్నించారు. రాత పూర్వకంగా ఆమె అందించిన వివరాల మేరకు.. ఎనిమిదేళ్లుగా ఎటువంటి అభియోగం లేకుండా ఉద్యోగాన్ని నిర్వహిస్తున్నప్పటికీ పాఠశాల ప్రిన్సిపల్ నిర్మల కొంత కాలంగా వేధింపులకు పాల్పడుతుందన్నారు. మూడు నెలల పాప ఉన్నప్పటికి ప్రతి క్లాస్‌కు క్రమం తప్పకుండా వెళ్తున్నానన్నారు. సబ్జెక్టు సరిగా చెప్పడం లేదని నిందలు వేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. పాఠశాలలో జరిగే విషయాలను తానే బయటికి చెప్తున్నాను అన్న అనుమానంతోనే వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. తోటి సిబ్బంది సరిగా మాట్లాడకపోవడంతో మన స్థాపం చెంది ఆత్మహత్య ప్రయత్నం చేశానని, ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రిన్సిపల్ చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని కోరారు. చికిత్స నిమిత్తం బంధువులు రిమ్స్‌కు తరలించి వైద్యం చేయిస్తున్నారు.

**ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపల్ స్పందిస్తూ.. :** బయాలజీ టీచర్ జ్యోతి సాధారణ సెలవులు, తన వ్యక్తిగత సెలవు రోజుల్లో టీచింగ్ డైరీ నమోదు చేసి సంతకం చేయాలని తనను ఒత్తిడి చేయగా ,తర్వాత మాట్లాడదాం క్లాస్‌కు వెళ్లాలని సూచించానన్నారు. విద్యార్థుల భోజనానికి సంబంధించి ఏర్పాట్లు చేసుకుంటూ ఉండగా ఆమె తరగతులకు వెళ్లకుండా అజీర్తి మాత్రలు మింగి, విషయాన్ని ఎఎన్ఎంకు తెలిపారన్నారు. సిబ్బంది విషయం తన దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆమెను ప్రథమ చికిత్స చేయించామన్నారు. అప్పటికే వారి బంధువులు చికిత్స కోసం తీసుకువెళ్లారన్నారు. వ్యక్తిగతంగా జ్యోతితో ఎలాంటి మనస్పర్థలు లేవన్నారు.

## ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కు న్యాయం చేయాలి

**ప్రజాశక్తి - కడప :** ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కు న్యాయం చేయాలని వైసిపి జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ నాగార్జున రెడ్డి కోరారు. సోమవారం వైసిపి కడప జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫారిన్ డాక్టర్లను, వారి కుటుంబ సభ్యులను ఉగ్రవాదుల్లా వేధించడం సరికాదన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఫోరం మెడికల్ గ్రాడ్యుయేట్స్ న్యాయమైన కోరికలను తక్షణం తీర్చాలన్నారు. వై.ఎస్. జగన్ ప్రభుత్వంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చారన్నారు. అందులో ఐదు ప్రారంభం అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రోత్సహించకుండా ప్రయివేట్ మెడికల్ కళాశాలలు తీసుకువచ్చేందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తుందని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు సంపత్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై అవగాహన

**ప్రజాశక్తి - కడప :** లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్లు, కేసుల వివరాలు, పరిష్కారం మొదలగు అంశాలను వివరించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెలర్లు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను అడ్డుకున్న భూనిర్వాసితులు

**ప్రజాశక్తి-ఎర్రగుంట్ల**

పనులు నిలిచిపోవడంతో ఆగిన ట్రక్కులు

పట్టణ పరిధిలోని సాయిబాబా గుడి సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు జరుగు తున్నాయి.భూములు కోల్పోయిన భూని ర్వాసితులు సోమ వారం పనులను అడ్డు ఉన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వెంచర్లలో ప్లాట్లను సంవత్సరాల కిందట తాము కొనుగోలు చేశామని అన్నారు. ఇప్పుడు రోడ్డు కోసం తమ ప్లాట్లను తీసుకున్నారని, . రోడ్డు పనులు వేగంగా జరుగు తున్నాయి కానీ, ఇంతవరకు స్థలాలకు, భూములకు డబ్బులు చెల్లించలేదని వాపోయారు. అడుగుతున్నా పట్టించుకోవడంలేదని అన్నారు. అందువల్ల పనులను ఆపే ప్రయత్నం చేశామని చెప్పారు. తమ రావాల్సిన డబ్బులు చెల్లించాలని వారు కోరుతూ నిరసన తెలియజేశారు. స్పందించిన రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడికి చేరుకుని భూనిర్వాసితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శోభన్ బాబు మాట్లాడుతూ భూ నిర్వాసితులు 13 మంది ఉన్నారన్నారు. వారికి నష్టపరిహారం 20 రోజుల లోపల వారి ఖాతాలలో జమ అవుతుందన్నారు. ఆందోళన చెందవద్దని వారికి సూచించారు. తహశీల్దార్ హామీతో బాధితులు నిరసన విరమించారు.

## 12 నుంచి కార్మికుల నిరవధిక సమ్మె

**ప్రజాశక్తి - కడప అర్బన్ :** మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచే వరకు నిరసనలు, ధర్నా లే కాకుండా ఈ నెల 12 న అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె చేస్తానమని ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హెచ్చరించారు. జీవో నంబర్ 36 ప్రకారం రూ.21వేలు, రూ. 24,500 ఇవ్వాలని, రిటైర్ మెంట్ వయస్సు 62 సంవత్సరాలు పెంచి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 8వ తేదీ నుంచి 12 వరకు వివిధ రూపాలలో ఆందోళనలు ఉంటా యని పేర్కొన్నారు. 8న అర్ధ నగ్నంగా కడప గోకుల్ లాడ్జి వద్ద ధర్నా, 9న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మె లో భాగస్వాములు కావడం, 10న అన్ని ట్రేడ్ యూని యన్ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం, 11న బైక్ ర్యాలీ,12న మానవ హారం సంధ్య సర్కిల్ వద్ద చేస్తామని తెలిపారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించ కుంటే నిరవధిక సమ్మె 12 అర్ధ రాత్రి నుంచి వెళ్తామని హెచ్చరించారు. యూనియన్ కోశాధికారి గోపి మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద రావు, వాటర్ కార్మికులు జయపుత్రుడు, చంద్రాయుడు, రాయుడు, సోమిరెడ్డి, రాంమోహన్ రెడ్డి, శరత్, శ్రీకాంత్, శ్రీధర్, ఈశ్వర్ రెడ్డి, వెంకట్, గురువయ్య పాల్గొన్నారు.

## రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలి

**ప్రజాశక్తి - కడప :** రజకులను ఎస్‌సి జాబితాలో చేర్చాలని కోరుతూ రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి కడప జిల్లా రజక సంఘం అధ్యక్షులు చేలో రవి, నాయకులు వినతి పత్రం అందజేశారు. రాజమండ్రిలో జరిగిన రజక ఆకాంక్ష సభకు విచ్చేసిన పురందేశ్వరిని కడప జిల్లా రజక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన పురందేశ్వరి కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సాధ్యమైనంత వరకు రజకులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

సుపరిపాలనను వివరిస్తున్న మాజీ ఎంపిపి రాఘవరెడ్డి

## సంక్షేమ పాలనే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)**

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పిలుపు మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 39వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చెంగా సిద్దయ్య, బండారు రాము, వరుణ్, వరదరాజులు, హుస్సేనీ, కొండయ్య, చంద్రశేఖర్, గంజికుంట అంజి, మాడెం సుధాకర్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బోగా శివకల్యాణి, అంజనమ్మ, బోగా వీరయ్య, కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివిరెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్, నాగరాజు, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మురళీధర్‌రెడ్డి, కంకర గౌస్, మునీర్, కమాల్ బాషా, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ గంగాధర, వద్ది బాలుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

**వేంపల్లె** : రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పాలన అందివ్వడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక దళితవాడలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నాయకులు వేమాకుమార్, మహమ్మద్, యాసిన్, శివ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో లైన్‌మెన్ శివారెడ్డి మృతి

**- మృతుడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు**

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

పులివెందుల మున్సి పాలిటీ పరిధి ఉల్లిమెల్ల గ్రామంలో సోమవారం లైన్‌మెన్ గంగారపు శివారెడ్డి(46) విద్యుదాఘాతంతో స్తం భంపైనే మృతి చెందాడు. గ్రామస్తులు, ఎఐ రమేష్ కథనం మేరకు వివరాలు.. సోమ వారం ఉద యం 9 గంటల ప్రాం తంలో ఓ రైతుకు చెందిన ట్రాన్స్ ఫార్మర్ ఎగ్స్ ఫీజులు పోవ డంతో సంబంధిత రైతు శివారెడ్డికి ఫోన్ చేసి విషయం చెప్పాడు. లైన్‌మెన్ కోట వద్దకు వచ్చి ఉల్లిమెల్ల సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు లైను ఎల్‌సి ఇవ్వాలని ఫోన్ ద్వారా తెలిపాడు. ఆ మేరకు ఎల్‌సి ఇచ్చి, లాక్ బుక్కులో నమోదు చేశాడని ఎఇ రమేష్ తెలి పారు. ఎల్‌సి ఇవ్వడంతో లైన్‌మెన్ శివారెడ్డి స్తంభం ఎక్కి ఫీజులు వేస్తుం డగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. శివారెడ్డిది స్వస్థలం వేంపల్లి మండలం నందిపల్లె. అతనికి భార్య పద్మావతి, ఇద్దరు పిల్లలున్నారు. దీనిపై రూరల్ ఎఇ రమేష్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా.. సంఘటనను ఆయన వివరిస్తూ పులి వెందుల ఎడి గురుమోహన్‌రెడ్డితో కలిసి పులివెందుల సిఐకి ఫిర్యాదు చేశా మ న్నారు. ఆపరేటర్ నుండి లాగు బుక్కు, వాయిస్ కాల్ స్వాధీనం చేసుకున్నా మ న్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల జిజిహెచ్ ఆస్పత్రికి తరలించారని, పూర్తి వివరాలు పోలీసు దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉందని ఆయన వివరణ ఇచ్చారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తన తమ్ముడు శివారెడ్డి చనిపోయాడని సోదరుడు నాగరాజు రెడ్డి పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

విద్యుత్ స్తంభంపై వేలాడుతున్న శివారెడ్డి మృతదేహం(ఇన్‌సెట్)-శివారెడ్డి (ఫైల్‌ఫొటో)

## రిటైర్డ్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహబూబ్ సాహెబ్ మృతి

మహబూబ్ సాహెబ్ (ఫైల్)

**ప్రజాశక్తి - ఖాజీపేట**

మండల పరిధిలోని కొత్త పత్తూరుకు చెందిన శతాధిక విశ్రాంత వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహబూబ్ సాహెబ్ (103) సోమవారం మృతి చెందారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులు, స్థాని కులు సంతాపం వ్యక్తం చేశారు. పరిచారు. మహ బూబ్ సాహెబ్ పంచాయతీరాజ్ శాఖలో వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందారు. విధినిర్వహణలో ఎంతో మంచి పేరు సంపాదించారని పలువురు ఆయన సేవలను కొనియాడారు.

## ఎరికలరెడ్డి మృతి రైతులకు తీరనిలోటు

**ప్రజాశక్తి - ఖాజీపేట:** మండల పరిధిలోని సుంకేసుల గ్రామానికి చెందిన రైతు ఉద్యమ నేత, ప్రజా నాయకుడు ఎరికలరెడ్డి (82) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు విచారం వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారంలో ఎరికలరెడ్డి ఎంతగానో కృషి చేశారని పలువురు కొనియాడారు. రైతు సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఎవి రమణ, రైతు నాయకులు గోశెట్టి రమణయ్య ఎరికలరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన మృతి రైతులకు తీరనిలోటని కన్నీటి పర్యంతమయ్యారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రైతు నాయకులు

# క్రైం కార్నర్

## మోటార్ బైకును ఢీకొన్న కారు

**- ఒకరికి తీవ్ర గాయాలు**

**ప్రజాశక్తి - వేంపల్లె**

మండలంలోని నందిపల్లె గ్రామ సమీపంలో మోటార్ బైకును కారు ఢీ కొనడంతో గంగులయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన గంగులయ్య మోటర్ బైకులో వెళుతుండగా నందిపల్లె సమీపంలో కారు ఢీ కొంది. తీవ్ర రక్తగాయాలు కావడంతో గంగులయ్యను వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి గాయపడిన గంగులయ్యను పరామర్శించారు. అనంతరం మైరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సింహాద్రిపురానికి ఆర్‌టిసి బస్టాండ్ కలేనా..!

**ప్రజాశక్తి - సింహాద్రిపురం**

సింహాద్రిపురానికి ఆర్‌టిసి బస్టాండ్ కలగా మిగిలింది. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో నూతన బస్టాండ్ నిర్మాణానికి దాదాపు రూ4.0కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించారు. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంతో ఆ పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ నిర్మాణ పనులలో ఏ మాత్రం చలనం లేకపోవడంతో సింహాద్రిపురానికి బస్టాండ్ కలగా మిగిలింది.

**ప్రయాణికులకు ఇక్కట్లు..**

ప్రస్తుతం సింహాద్రిపురం బుడ్డయ్యపాలెం సమీపంలో ఆర్‌టిసి బస్సులు నిలుపుతున్నారు. ప్రయాణికులకు అణువుగా షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉన్నప్పుడు కనీసం కూర్చోవడానికి స్థలం లేక పోవడంతోపాటు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు టాయిలెట్ సౌకర్యం లేదు. ప్రయాణికుల సమస్యలను గుర్తించి బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆగిపోయిన బస్టాండ్ నిర్మాణ పనులు

సమావేశంలో మాట్లాడుతున్న జెడి శారదమ్మ

## పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ప్రభుత్వం కల్పిస్తున్న పశుగ్రాస క్షేత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జెడి శారదమ్మ సూచించారు. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో సోమవారం పశుగ్రాసాల సాగుపై రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శారదమ్మ మాట్లాడుతూ పశుగ్రాస క్షేత్రాల ద్వారా పాల దిగుబడిని పెంపొం దించవచ్చునని తెలిపారు. పాడి రైతులు పశుగ్రాస క్షేత్రాల సాగుపై దృష్టి పెట్టాలని జెడి వివరించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి బాబు రామచంద్ర, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శారదాదేవి సేవలు ప్రశంసనీయం

**ప్రజాశక్తి - చాపాడు**

ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారదాదేవి సేవలు ప్రశంసనీయమని చాపాడు సెక్టార్ సిడిపిఒ ముంతాజ్ బేగం పేర్కొన్నారు. స్థానిక వైఎస్ కల్యాణ మండపంలో సోమవారం ఉద్యోగ విరమణ పొందిన శారదాదేవికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముంతాజ్‌బేగమ్ మాట్లాడుతూ రైల్వేకోడూరు, చాపాడు, బ్రహ్మంగారిమఠం మండలాల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా పనిచేసి విధి నిర్వహణలో ఎంతగానో కష్టప డ్డారన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ సిడిపిఒ సావిత్రమ్మ, మండల విద్యాశాఖ అధికారి రవిశంకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుబ్బరత్నమ్మ, ప్రవీణ, రాజ్య లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, శారదాదేవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శారదాదేవిని సన్మానిస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

# మొక్కలు నాటేందుకు ముందుకు రావాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటరమణ

**ప్రజాశక్తి - ఎర్రగుంట్ల**

స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం, కాలుష్య నివారణకు మొక్కలు నాటేందుకు అందరూ ముందుకు రావాలని ఎంపిడిఒ వెంకటరమణయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఆయన రెవెన్యూ, సచివాలయ, విద్య, వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈనెల 10న జరగనున్న మెగా ప్లాంటేషన్ గ్రౌండ్ డే కార్యక్రమాన్ని బాధ్యతగా అందరూ నిర్వహించాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పచ్చదనాన్ని అభివృద్ధి చేసే దిశగా మొక్కలు నాటాలన్నారు. రైతులకు జాతీయ పాధి హామీ చట్టం కింద మంజూరైన మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ప్రజలు, అధికారులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదే రోజు మెగా పేరెంట్స్ డే కార్యక్రమం జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో జరగనుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశానికి తప్పక హాజరై విద్యార్థులను ప్రోత్సహించాలని సూచారు. కార్యక్రమంలో తహశీల్దార్ శోభన్‌బాబు, ఎంఇఒ శివప్రసాద్, వైద్యాధికారి జ్యోత్స్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలి : ఎడి

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని పులివెందుల వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి సూచించారు. స్థానిక అంబకపల్లి రోడ్డు మినీ సచివాలయంలో సోమవారం పురుగుమందులు, ఎరువులు, విత్తనాల డీలర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు బిల్లు బుక్కులు, స్టాక్ రిజిష్టర్లు ద్వారా ఎరువుల నిల్వ, అమ్మకాలు సరైన రీతిలో పొం దుపరచాలన్నారు. సాగులో ఉన్న పంటల తెగుళ్ల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఎంత మోతాదులో ఎరువులు, పురుగు మందులు వాడాలో వివరించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల ఎఒ చెన్నారెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయదారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడి ప్రభాకర్‌రెడ్డి

# ప్రయాణికులను వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

పగలే అన్‌లోడ్‌కు రోడ్డుపై నిలిపిన లారీ (ఫైల్‌ఫొటో)

**ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్**

జమ్మలమడుగులో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య తీవ్రమ వుతుండడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. భారీ వాహనాలు పట్టణంలోకి వస్తూండడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. పాత బస్టాండ్, తాడిపత్రి రోడ్డు ఉదయం 11గంటల వరకు సాయంత్రం 4 నుంచి ఎక్కువ రద్దీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్ద వాహనాలు లోపలికి రావడం, ఎరువుల బస్తాలు అన్‌లోడ్, లోడ్ చేయడం ద్వారా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. పాత బస్టాండ్ నుంచి సంజామల రోడ్డు వరకు ఇదే తంతు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిన సమయంలో విద్యార్థులు, ఉద్యోగులు సకాలంలో చేరుకోలేక తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. పోలీసులు భారీ వాహనాలు, లోడ్, అన్‌లోడ్ వంటి వాటిని పగలు కాకుండా రాత్రి వేళ నిర్వహించేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న వారికి పోలీసులు తగు సూచనలు ఇచ్చి, వాటిని పాటించేలా చూడాలని కోరుతున్నారు.

భారీ వాహనంతో ట్రాఫిక్‌కు అంతరాయం (ఫైల్‌ఫొటో)

## తాగునీటి బోరుకు మరమ్మతులు

**ప్రజాశక్తి - వేంపల్లె**

వేంపల్లె పంచాయతీ పరిధిలోని పక్కిర్‌పల్లెలో తాగునీటి బోరుకు మరమ్మతులు చేపట్టారు. నాలుగు రోజులుగా గ్రామంలోని బోరులో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఆ ప్రాంత ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. సమస్యను వార్డు మెంబర్ ఉమర్‌కు వివరించాగా, ఆయన సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి అదనపు పైపులు బోర్లలో దించాలని కోరారు. అదనపు పైపులు వేయడంతో తాగునీరు సరఫరా అయ్యేందుకు అవకాశం ఉంటుందని సర్పంచ్‌కు వివరించారు. ఆ మేరకు సోమవారం వార్డు మెంబర్ ఉమర్ సమస్యను పరిష్కరించారు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలిపారు. పాపాఘ్ని నదిలో వేస్తున్న ఫిల్టర్లను తనిఖీ చేశారు. నీరు తక్కువగా రాకుండా ఆ నదిలో 70 అడుగుల లోతులో ఫిల్టర్లను వేయాలని సూచించారు. వర్షాలు రాకపోవడంతో ఆయా ప్రాంతాల్లో ఉన్న బోర్లలో నీటి శాతం తగ్గే అవకాశం ఉందని, ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఆదేశించారు.

## సాహిత్య డిగ్రీ కళాశాలకు న్యాక్ బి ప్లస్ గుర్తింపు

**ప్రజాశక్తి - ఖాజీపేట**

ఖాజీపేట సాహిత్య డిగ్రీ కళాశాలకు న్యాక్ బి ప్లస్ గుర్తింపు లభించిందని ఆ కళాశాల యాజమాన్య ప్రతినిధులు సంజీవరెడ్డి, సాయిరాంరెడ్డి సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కళాశాలకు సెమీ అటానమస్ హోదా రావడం సంతోషదాయకమన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు జరుగుతున్నాయని వారు తెలిపారు.


## పాస్‌పోర్ట్ పోయినది

వైయస్సార్ కడప జిల్లా, బి మఠం మండలం, దిరసవంచ పంచాయితీ పెద్దిరాజు పల్లెలో నివాసమున్న కత్తి నరసింహులు కుమారుడు కత్తి లక్ష్మీనరసింహ నా యొక్క ఒరిజినల్ పాస్పోర్ట్ నెంబర్. S2644229 పోయినది. నా గ్రామము పెద్దిరాజు పల్లె నుండి బద్వేలుకు పోవుచుండగా మార్గమధ్యలో ఎక్కడో సదరు ఒరిజినల్ పాస్పోర్ట్ పోయినది. సదరు ఒరిజినల్ పాస్పోర్ట్ ఎవరికైనా దొరికినచో నా యొక్క సెల్ నెంబర్ **6305831110** నెంబర్ కు తెలుపగలరు.



**IN THE COURT OF THE HON'BLE IVth ADDL. JUNIOR CIVIL JUDGE : KADAPA**

**O.S.No. 615/ 2024**

Valluru Sudhakar Reddy, S/o Pitchi Reddy, aged 50 years, Business, D.No.42/562-1, N.G.O. Colony, Kadapa. ...వాది

Vs

Chilamakuri Babu, S/o Chilamakuri Nadipi Babaiah @ Babaiah, age 40 years, Business, Thollaganapalli (V), Vallur Mandal, Kadapa Dist. ...ప్రతివాది నెం.2

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా వాది ప్రతివాది నెం.2 మరియు ముగ్గురు ప్రతివాదులపైన బాండు బాపత్తు డబ్బుకు గాను దావా దాఖలు చేసియున్నాడు. పై కోర్టు నందు సదరు దావా 15.7.2025న వాయిదా వున్నది. కావున ప్రతివాది నెం.2 అయిన మీరు పై కోర్టు నందు 15.07.2025న ఉదయం 10.30 గం॥లకు హాజరు అయి ఏమైన అభ్యంతరములు వున్న తెలుపుకోవలసినది. లేనిఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడును.

**కె. మస్తానయ్య, B.Com.,B.L.,**
**వాది తరపున వకీలు, కడప.**



**IN THE COURT OF THE HON'BLE IV ADDL SENIOR CIVIL JUDGE : KADAPA**

**O.S.No. 751/ 2024**

Udagiri Narin Basha, aged about 40 years, S/o U.Chinna Naguru, Residing at Chilumun kothapalle Village, Vallur Mandal, YSR Kadapa Dist. ...వాది

Vs

Yallala Chandra, S/o Chinna Chennaiah, aged about 45 years, Hindu, Business, Residing at Chilumuru Kothapalle Village, Vallur Mandal, YSR Kadapa District. ...ప్రతివాది

**ప్రకటన**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా వాది ప్రతివాదిపైన ప్రోనోటు నిమిత్తమై దావా దాఖలు చేసివున్నాడు. సదరు కేసు పై కోర్టు నందు 31.07.2025 వాయిదా ఉన్నది. కావున ప్రతివాదియైన మీరు 31.07.2025న పై కోర్టు నందు ఉదయం 10.30 గం॥లకు హాజరు ఏమైనా అభ్యంతరమున్న తెలుపుకోవలసినది. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

**కె. మస్తానయ్య, B.Com.,B.L.,**
**వాది తరపున వకీలు, కడప.**


# పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలి

వ్యర్థాలతో నిండిపోయిన కాలువలు

**ప్రజాశక్తి - వేంపల్లె**

వేంపల్లె పంచాయతీ పరిధిలోని మురుగు కాలువలు చెత్తాచెదారాలతో నిండిపోయాయి. వారం రోజులుగా స్థానిక మేదర వీధి, ఉర్దూ ప్రాథమిక పాఠశాల వద్ద, బాలిశెట్టి వీధి, బలిజ సంఘం వీధి, చైతన్య హైస్కూల్ వీధి, చౌడమ్మ ఆలయం వీధి, పప్పుల బజార్ ప్రాంతాల్లో మురుగు కాలువల్లో చెత్తాచెదారాలు పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువల్లో చెత్తాచెదారాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అన్నదాన కార్యక్రమంలో పి.వీరనారాయణ యాదవ్

## 'అన్నదానానికి దాతలు ముందుకురావాలి'

**ప్రజాశక్తి - చాపాడు**

అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి దాతలు ముందుకొచ్చి సహ కరించాలని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ కోరారు. సోమవారం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అన్నదాన సత్రంలో పలువురు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాడుపల్లె దేవళాలు అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దాతలు సహకరించాలన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మేకల బాబు, పూర్ణ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అలివేలమ్మను పరామర్శించిన షర్మిల

**ప్రజాశక్తి - వేంపల్లె**

పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మను పిసిసి చీఫ్ షర్మిలా పరామర్శించారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం ఆమె ఇడుపులపాయకు విచ్చేసిన సందర్భంగా వేంపల్లెలోని తులసిరెడ్డి ఇంటికి విచ్చేశారు. అనంతరం తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షర్మిలాను తులసిరెడ్డి ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఆమె వెంట పులివెందుల సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, నాగరాజు, డాక్టర్ సుబ్రమణ్యం, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాశక్తి - పులివెందుల రూరల్**

మండలంలోని ఎర్రబల్లె గ్రామ కమ్యూనిటీ భవనంలో పులివెందుల నియోజక వర్గపు ఎంఆర్‌పిఎస్, ఎంఈఎఫ్ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం వేడుకలను రాష్ట్ర సీనియర్ నాయకులు కోళ్ల భాస్కర్, ఫైర్ రామకృష్ణ, రామాంజనేయులు, సూరి, బోనాల గోపాల్, కోడి మూర్తి శ్రీరాములు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటస్వామి అగ్రహారం రవి, హరి, రామచంద్ర, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలను సరిచేయాలని వినతి

**ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)**

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సరస్వతిపేట గ్రామం వద్ద నేషనల్ హైవే ప్రధాన రోడ్డు నుండి పొలాలకు వెళ్లే రహదారిలో మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఆ మేరకు సోమవారం వారు ట్రాన్స్ కో ఎఇ రామభద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఎవి రమణ మాట్లాడుతూ పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. శ్రీనగరం వద్ద పంట పొలాల్లో విద్యుత్తు లైన్ సరిగా లేదన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు చొక్కం సంజీవ రాయుడు, శ్రీనివాసులు, రామాంజనేయరెడ్డి, గోశెట్టి వెంకట రమణయ్య పాల్గొన్నారు.

## 10న ముద్దనూరు మండల సమావేశం

**ప్రజాశక్తి - ముద్దనూరు**

ఈనెల 10న స్థానిక మండల ప్రజా పరిష్యత్ కార్యాలయంలోని సభా భవనంలో గురువారం ఉదయం మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రాధాకృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో విద్య, వైద్యం, తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి, ఇళ్లు, విద్యుత్, వ్యవసాయం, రోడ్లు, పశు పోషణ తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులు తప్పక హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.


**IN THE COURT OF THE 4TH ADDITIONAL DISTRICT JUDGE KADAPA**

**M.V.O.P.No. 44/2024**

Pagadala Pavan kalyan. ...Petitioner

Vs

Amuru yashoda, W/o A.Nagamuniswami, R/O : D.NO: 42/336-15, Bhagya nagar colony, Kadapa town & City. ...Respondent

**SUMMONS TO R1 U/05 R1 AND 5 OF CPC**

పై తెలిపిన పిటీషనర్ రోడ్డు ప్రమాదంలో దెబ్బ తగిలినందుకుగాను 1వ ప్రతివాది అయిన మీ మీద మరియు 2,3 ప్రతివాదుల మీద నష్టపరిహారము కోరి మీపై కేసు దాఖలు చేసి యున్నాడు. కనుక 1వ ప్రతివాది అయిన మీకు ఎలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టులో మీరు స్వయముగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ 25.07.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేనంతట ఈ కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**//By Order of the Court//**

**K. KRISHNAIAH,**
**Advocate,**
**Kadapa.**
**Cell: 80746 52239.**